క్లుప్తంగా

రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలి



రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ ఏడీఏ సుజాత

అనుమసముద్రంపేట: మండలంలోని రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. సోమవారం మండలంలోని హసనాపురం, ఏఎస్‌పేటల్లో ఎరువుల దుకాణాలను ఆమె తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. గోడౌన్లలో ఉన్న ఎరువులు, పురుగు మందుల స్టాక్‌ను తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ రైతులు ఎరువులు కొన్న వెంటనే వారికి రసీదులు ఇవ్వాలని, రైతుల వద్ద సంతకాలు సైతం తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలని చెప్పారు. ఏఎస్‌పేట ఏఓ రజనీ, వ్యవసాయశాఖ సిబ్బంది ఉన్నారు.

అనంతసాగరంలో..

చేజర్ల(సోమశిల): అనంతసాగరం మండలంలోని వివిధ పురుగు మందులు, ఎరువుల దుకాణాలను కోవూరు ఏడీఏ సుజాత సోమవారం తనిఖీ చేశారు. మండలంలోని సోమశిలలోని లక్ష్మీనరసింహా రైతు డిపోలో అనుమతి పత్రం లేకుండా అమ్ముతున్న 30 బస్తాల సింగిల్ సూపర్ పాస్ఫేట్‌ను సీజ్ చేశారు. వీటి విలువ సుమారు రూ.16 వేలు ఉంటుంది. ఈ తనిఖీలో ఏఓ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

13న వెంగమ్మకు నెల పొంగళ్లు

దుత్తలూరు: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నర్రవాడ వెంగమాంబ పేరంటాలు అమ్మవారి నెల పొంగళ్లు ఈ నెల 13న జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల సమయంలో వెంగమాంబ-గురవయ్య దంపతుల కల్యాణం జరిగిన రోజు నుంచి సరిగ్గా 30వ రోజు వెంగమ్మకు నెల పొంగళ్లు నిర్వహించడం ఆనవాయితీ. నెల పొంగళ్లకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉండడంతో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు, దేవదాయశాఖ అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

సాగునీరందించేందుకు చర్యలు



ఇన్‌చార్జి తహసీల్దార్‌తో డీఈ, ఏఈల సమీక్ష

సంగం: కావలి కాలువ పరిధిలో ఉన్న అధికారిక ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని కావలి కాలువ డీఈ వెంకటరమణయ్య తెలిపారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం ఇన్‌చార్జి తహసీల్దార్ అశోక్‌తో కాలువకు నీటి విడుదలపై చర్చించారు. ఐఏబీ సమావేశ తీర్మానం ప్రకారం రబీ సీజన్‌లో కావలి కాలువ అధికారిక ఆయకట్టు రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించాలన్నారు. అనధికారికంగా మోటార్ల కింద పండించే రైతులకు కూడా నష్టం కలగకుండా సాగునీరు అందించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రైతులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఈలు రమణయ్య, వినయ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉదయగిరి: ఉదయగిరిలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మంగళవారం మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో ఈ సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని మండల ట్రాన్స్‌కో ఏఈ ఖుద్దూస్‌బాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

జగనన్న సురక్ష సర్వే పరిశీలన



సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్

ఆత్మకూరురూరల్: మండలంలోని నువ్వూరుపాడులో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష సర్వే కార్యక్రమాన్ని ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ క్షేత్ర పరిశీలన చేశారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు తెలిపే సమస్యలను నివేదిక రూపంలో తయారు చేయాలని ఆదేశించారు. అనంతరం స్థానిక పాఠశాలలను సందర్శించి డ్రాపౌట్స్ లేకుండా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

పాఠశాల ఆవరణలో మొక్కల పెంపకం

ఉదయగిరి: ఎంపీడీఓ కార్యాలయం, దళితవాడ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సోమవారం ఫఢ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టామని సంస్థ డైరెక్టర్ పీవీ రమణయ్య తెలిపారు. ఎంఈఓ తోట శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎం.రామకృష్ణారెడ్డి, బి.నరసింహులు పాల్గొన్నారు.



దగదర్తి పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వలంటీర్లు



దగదర్తిలో పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను దహనం చేస్తున్న వలంటీర్లు

వలంటీర్లపై పవన్ విషం

రాజకీయ మదాందంతో పవన్‌కళ్యాణ్ ప్రజలను, ప్రభుత్వాన్ని, ప్రభుత్వ వ్యవస్థలను కించపరుస్తున్నారు. దత్తతండ్రి చంద్రబాబుకు అధికారం కట్టబెట్టించాలనే తాపత్రయంతో సంయమనం కోల్పోయి మాట్లాడుతున్న తీరు పతకా స్థాయికి చేరింది. వారాహి యాత్ర చేస్తున్న పవన్‌కు రాబోయే ఎన్నికల్లో తనకు భవిష్యత్ లేదని ముందే గ్రహించి, ఆక్రోశంతో ఉచ్ఛనీచాలు మరిచి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నాడు. తాజాగా మహిళలు, ముఖ్యంగా వలంటీర్ల వ్యవస్థను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను దుమారం రేపుతున్నాయి. పవన్ వ్యాఖ్యలపై అగ్రహ జ్వాలలు రేగుతున్నాయి. ఊరూరా పవన్ చిత్రపటాలను దహనం చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు.



అల్లూరు: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వలంటీర్లు, నాయకులు

- మతిభ్రమించి మాట్లాడుతున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): దేశంలోనే ఆదర్శంగా రాష్ట్రంలో వలంటీర్ల వ్యవస్థ పని చేస్తోందని, కరోనా, భారీ వర్షాల విపత్తుల సమయంలో ప్రాణాలకు తెగించిన పని చేసిన వలంటీర్లను యావత్ భారతదేశం ప్రశంసలు కురిపించిందని వైఎస్సార్‌సీపీ సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షుడు మాళెం సుధీర్‌రెడ్డి అన్నారు.



మాట్లాడుతున్న మాళెం సుధీర్‌రెడ్డి

అటువంటి గొప్పదైన వలంటీర్ల వ్యవస్థపై పచ్చమంద ఆది నుంచి విషం కక్కుతుందని విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో ప్రజలంతా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఎక్కడ పోటీ చేసినా ఘోరంగా ఓడిపోయే పరిణామాలు కళ్లముందు కనిపిస్తుండడంతో అభద్రతా భావంతో మతిభ్రమించి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ అరాచకాలు సృష్టిస్తూ ప్రభుత్వానికి ఆపాదిస్తున్నారన్నారు. పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యల్లో ఎంత నిజముందో ప్రజలకు తెలుసన్నారు. రాష్ట్రంలో నిఘా వర్గాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అభద్రతా పరిస్థితులు ఉంటే కేంద్ర నిఘా వర్గాలు రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పకుండా ఈ గాలోడికి చెబుతాయా అని ప్రశ్నించారు. నిత్యం విషం కక్కుతూ ప్రజల్లో పలుచన కావడంతో అభద్రతా భావానికి లోనై ప్రభుత్వ వ్యవస్థలను అవమానిస్తున్నారన్నారు. మండలంలోని డీసీపల్లిలో సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వలంటీరు వ్యవస్థపై తొలుత చులకనగా మాట్లాడిన చంద్రబాబు, ఇటీవల టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టోలో వలంటీరు వ్యవస్థను కొనసాగిస్తామని మరింత మెరుగ్గా పని చేయిస్తామని చెప్పడం ఆయన అవకాశవాద రాజకీయాలకు దర్పణంగా ఉందన్నారు. ప్రతి విషయంలోనూ యూటర్న్ తీసుకోవడం, తన హయాంలో చేసింది చెప్పుకోవడానికి ఏమిలేకపోవడంతో ఎదుటి వారిపై దిగజారుడు భాష మాట్లాడడం ఆయనకే చెల్లిందన్నారు. రెండు చోట్ల పోటీ చేసి ఒక్క చోట కూడా గెలవలేని పవన్ కళ్యాణ్ చంద్రబాబు అజెండాలో నడుస్తూ తలాతోకలేని మాటలతో ప్రజల్లో పలచబడిపోయారన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రవేశపెట్టిన వలంటీరు వ్యవస్థ దేశంలోనే అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంటే అదే వలంటీర్లపై పవన్ కళ్యాణ్ దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు. ఇప్పటి వరకు కొంత మేర జనసేన సానుభూతి పరులకు తమ నాయకుడిపై కనీసం సానుభూతి ఉండేదని, ఇలాంటి వ్యాఖ్యలతో ఇకపై ఏ ఒక్కరికి ఆయనపై సదాభిప్రాయం కొరవడిందన్నారు.



బిట్రగుంట : పవన్ కళ్యాణ్ చిత్రపటాలను దహనం చేస్తున్న వలంటీర్లు

వలంటీర్లు అంటే చులకన తగదు

ఆత్మకూరు: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఇష్టారాజ్యంగా మాట్లాడుతూ దేశం అంతా కొనియాడుతున్న వలంటీర్ వ్యవస్థను కించపరిచేలా మాట్లాడటం తగదని, వారిని విమర్శిస్తే రాష్ట్రంలోని వృద్ధులను, దివ్యాంగులను కించపరిచినట్లేనని ఆత్మకూరు వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగేళ్ల క్రితం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేశారని, సంక్షేమ పథకాలు ప్రజల ఇంటికే ఈ వ్యవస్థ ద్వారా అందుతుండడంతో దేశ వ్యాప్తంగా దీనిపై చర్చ జరిగిందన్నారు. కేరళ, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల ప్రతినిధులు సైతం వలంటీర్, సచివాలయ వ్యవస్థను పరిశీలించేందుకు తమ బృందాలను పంపిన విషయం పవన్ కళ్యాణ్‌కు తెలియదా అని ప్రశ్నించారు. వలంటీర్ వ్యవస్థలో అధిక శాతం మహిళలే ఉన్నారని ఇలా వారిని కించపరిస్తే మహిళలను కించపరిచినట్లేనని, మహిళలపై సద్బుద్ధి ఏర్పరుచుకోవాలని ఆయన హితవు పలికారు. మాట్లాడుతుంటే ప్రజల కోపాగ్నికి రాజకీయంగా బుగ్గి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.

పవన్ వలంటీర్లకు క్షమాపణ చెప్పాలి

చేజర్ల(సోమశిల): జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ గ్రామ సచివాలయ వెంటనే వలంటీర్లకు క్షమాపణ చెప్పాలని అనంతసాగరం మండల జేసీఎస్ కో-ఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం అనంతసాగరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ సచివాలయం వలంటీర్లు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తున్నారన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను లెక్క చేయకుండా ప్రజలకు సేవ చేశారనే విషయాన్ని పవన్ కళ్యాణ్ గుర్తెరగాలని చెప్పారు. అటువంటి వలంటీర్లను కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గు చేటన్నారు. అను నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్న వలంటీర్ వ్యవస్థ భారతదేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆంధ్రప్రదేశ్ వైపు చూడడం పవన్‌కళ్యాణ్‌కు తెలియదా అని ప్రశ్నించారు. ఇకనైనా పవన్‌కళ్యాణ్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కావాలంటే వలంటీర్ వ్యవస్థ ముఖ్యమైనదనే ఉద్దేశంతో ఈ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు.



మాట్లాడుతున్న ఏ అంకిరెడి

పవన్‌కళ్యాణ్ చిత్రపటాల దహనం

అల్లూరు: వలంటీర్లపై పవన్‌కళ్యాణ్ అసభ్య పదజాలంతో చేసిన దూషణలకు క్షమాపణలు చెప్పాలని అల్లూరు సచివాయలం-1 వలంటీర్లు డిమాండ్ చేశారు. పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలను నిరసిస్తూ వలంటీర్లు సోమవారం తహసీల్దార్‌కు అర్జీలను అందజేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పవన్ కళ్యాణ్ చిత్రపటాలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. వలంటీర్లు చేస్తున్న సేవలను జనాల మధ్యలోకి వచ్చి చూస్తే తెలుస్తుందని, ఎవరో రాసిన స్క్రిప్ట్ చదివితే ఎలా తెలుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి మరి వలంటీర్లు చేసిన సేవలు కనిపించలేదా అప్పుడు కళ్లు మూసుకుపోయాయా పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు మహేష్, అనీల్, రమ్య, ప్రశాంతి, చైతన్య, సుమ తదితరులు పాల్గొన్నారు.



పవన్‌కళ్యాణ్ చిత్రపటాన్ని దహనం చేస్తున్న వలంటీర్లు



కరటంపాడులో పవన్‌కళ్యాణ్ చిత్రపటాన్ని దహనం చేస్తున్న వలంటీర్లు

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



కావలిలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



దగదర్తిలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎంపీపీ ప్రసాద్‌నాయుడు

కావలి: కావలి పట్టణంలోని వెంగాయగారిపాళెం, అల్లూరుకు చెందిన పలువురు వైఎస్సార్‌సీపీలో సోమవారం చేరారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి నివాసంలో వారికి ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. దగదర్తిలోని అరుంధతీయవాడకు చెందిన పలువురు దగదర్తి ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్ నాయుడు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ప్రసాద్‌నాయుడు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉండాలి

కావలి: పట్టణంలోని డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్‌నగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో సోమవారం గర్భిణులు, బాలింతలకు డాక్టర్ మేఘనాథ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మేఘనాథ్ మాట్లాడుతూ గర్భిణులు క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని, మాతృ,శిశు మరణాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే వైద్య సలహాలు అనుసరించాలన్నారు. సీజనల్ వ్యాధులైన చికున్ గున్యా, స్వైన్ ఫ్లూ, డెంగీ, కరోనా తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. డాక్టర్ రామ్ సెంటర్, విశ్వోదయ ఐరన్ పోలిక్ సిరప్‌లు, కాల్షియం, విటమిన్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ సునీత, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



గర్భిణులకు మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్మశానం తొలగించాలని తహసీల్దార్‌కు వినతి

ఉదయగిరి: ఉదయగిరిలోని ఆనకట్ట వద్ద ఉన్న ఖాళీ స్థలాన్ని శ్మశానానికి ఉపయోగించరాదని ప్రభుత్వం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ కొందరు శవాలను ఖననం చేస్తున్నారని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు సోమవారం తహసీల్దార్ జగదీష్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. శ్మశానం కోసం ప్రభుత్వం సర్వే నంబరు 1167లో 4.86 ఎకరాలు, సర్వే నంబరు.1179లో 4.89 ఎకరాలు సర్వే నంబరు1180లో 1.59 ఎకరాలు కేటాయించారని తహసీల్దార్ దృష్టికి తెచ్చారు. ఆ ప్రదేశంలో శ్మశాన కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం ఉన్నప్పటికీ కొందరు ఉద్దేశపూర్వకంగా జనావాసాలు ఉండే ప్రాంతంలో శవాలను పూడ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం



డీసీపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేకు మేకపాటి విక్రమ్‌రెడ్డికి కేరళ వాయిద్య బృందాలతో అఖండ స్వాగతం పలుకుతున్న ప్రజలు

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు పరిపాలన అందిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటే.. అధికారం కోల్పోయిన బాధలో చంద్రబాబు, కొడుకు లోకేశ్, దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ ఆక్రోశంతో రాష్ట్రంలో అశాంతిని సృష్టిస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే ప్రజలు ఎలాంటి మేలు చేస్తామో.. గతంలో ఏమి చేశామో చెప్పుకునే ధైర్యం లేక ప్రభుత్వ పాలనపై నిత్యం విషం కక్కుతున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై వ్యక్తిగత ద్వేషంతో రగిలిపోతున్న పవన్‌కళ్యాణ్ వ్యవస్థను అవమానిస్తున్నారని దుయ్యబట్టారు. మర్రిపాడు మండలంలోని డీసీపల్లి సచివాలయం పరిధిలో సోమవారం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేకపాటి విక్రమ్‌రెడ్డి తదితర నాయకులు, ప్రజాప్రతినిధులకు అఖండ స్వాగతం లభించింది. కేరళ వాయిద్య బృందాలతో బస్టాండ్ సెంటర్ నుంచి ప్రారంభించిన ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీపంచముఖ శక్తి గణపతి దేవస్థానం, రామాలయం తదితర చోట్ల పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యేను స్థానిక నాయకులు గజమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రూ.35 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రేవూరు సుప్రజ, ఎంపీటీసీ పేర్నాటి దొరసానమ్మ తమ గ్రామంలోని పాత పోలీసు స్టేషన్ స్థలాన్ని గ్రామ పంచాయతీకి బదలాయించాలని వినతి పత్రం అందజేశారు. ఎస్సీ కాలనీలో టీటీడీ నిధులతో రామాలయం నిర్మించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన మూడు అంగన్‌వాడీ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని, గ్రామంలో కమ్యూనిటీ హాలు నిర్మించాలని, అవసరమైన చోట్ల సిమెంటు రోడ్లు, మురికి కాలువలు నిర్మించాలని వారు ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ఆయా సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రెవెన్యూ సమస్యలకు సంబంధించి రానున్న 15 రోజుల్లో రెవెన్యూ అధికారులు ప్రతి ఇంటికి తిరిగి సమస్యలపై నివేదికలు అందజేస్తారని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మాళెం సుధీర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ సిద్ధం రెడ్డి మోహన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సోమల మాధవ రెడ్డి, కోనంకి శ్రీనివాసులునాయుడు, స్థానిక నాయకులు పాలుగంటి వెంగయ్య నాయుడు, చిట్టెం శ్రీనివాసులు, చిలకా మస్తాన్‌రెడ్డి, రేవూరు గోపాల్‌రెడ్డి, మునగచర్ల వెంకటేశ్వర్లు, రేవూరు రమణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సంక్షేమ పథకాలు



వృద్ధురాలికి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న రాజారెడ్డి

- ఉదయగిరి సమన్వయకర్త రాజారెడ్డి

దుత్తలూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అండగా నిలుస్తున్నాయని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి అన్నారు. దుత్తలూరు బిట్-2 సచివాలయ పరిధిలోని లక్ష్మీపురంలో సోమవారం ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా రాజారెడ్డి సచివాలయంలో వలంటీర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటికీ వెళ్లి పథకాల వల్ల జరిగిన లబ్ధిని వివరించారు. బుక్‌లెట్లు పంపిణీ చేశారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థల ద్వారా కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు సంక్షేమాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. సంక్షేమ పాలన కొనసాగించడానికి 2024 ఎన్నికల్లో కూడా సీఎం వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, జెడ్పీటీసీ లెక్కల లక్ష్మీకాంతమ్మ, మండల ఉపాధ్యక్షురాలు మీసాల రమాదేవి, సర్పంచ్ యనమల సుబ్బమ్మ, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీహరినాయుడు, మండల నాయకులు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, ఎల్‌పీ కొండారెడ్డి, చుండి వెంకటరెడ్డి, కండ్లగుంట రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఆర్ స్మృతివనం ఏర్పాటుపై సమీక్ష

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): ఉదయగిరిలో దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరు మీద ఏర్పాటు చేయనున్న స్మృతివనం డిజైన్‌పై మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని తమ స్వగృహంలో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మొత్తం 14 ఎకరాలు ఎంజీఆర్ మెమోరియల్ స్మృతివనానికి కేటాయిస్తున్నామన్నారు. ఇందులో మూడు ఎకరాల్లో ఎంజీఆర్ స్మృతివనం మాత్రమే ఏర్పాటు చేస్తామని మిగిలిన 11 ఎకరాల్లో పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రూ.5 కోట్ల మేర తమ సొంత నిధులు వెచ్చించనున్నట్లు తెలిపారు. స్మృతివనం ఏర్పాటు ద్వారా మేకపాటి గౌతమ్‌రెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులకు ఉపయోగపడేలా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. రోజుల వ్యవధిలోనే పనులు మొదలుపెట్టి వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాజులు, నవాబులు పరిపాలించిన ఉదయగిరి దుర్గం వద్ద మేకపాటి గౌతమ్‌రెడ్డి స్మృతివనం, వ్యవసాయ యూనివర్సిటీలు భవిష్యత్‌లో ప్రజలకు పలు విధాలా సౌకర్యవంతంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేకపాటి అభినవ్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ గాజుల తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



ఎంజీఆర్ స్మృతివనం ఏర్పాటుపై అధికారులతో సమీక్షిస్తున్న మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి

స్పందన అర్జీలకు అధిక ప్రాధాన్యం

- ఆర్డీఓ కరుణకుమారి

ఆత్మకూరు: ప్రభుత్వం ప్రజల సమస్యలు తీర్చేందుకు ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తోందని, స్పందనలో అందే అర్జీలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు నిర్ధిష్ట సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆత్మకూరు ఆర్డీఓ సాధు కరుణకుమారి అన్నారు. సోమవారం ఆత్మకూరులోని తన కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ఆమె పలువురు బాధితులు వద్ద అర్జీలు స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను డివిజన్ కార్యాలయానికి పంపించాలని ఇప్పటికే మండల అధికారులకు సూచించినట్లు ఆమె తెలిపారు. మండల కార్యాలయాల్లో స్పందన అర్జీల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని ఆమె స్పష్టం చేశారు. స్పందనలో 11 అర్జీలు అందినట్లు ఆమె తెలిపారు. పశుసంవర్ధక శాఖ ఏడీ జయచంద్ర, సీడీపీఓ జైన కుమారి, పీహెచ్‌సీ డాక్టర్ రాకేష్, ఏఓ సుభద్ర, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఆర్డీఓ కార్యాలయంలో స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న ఆర్డీఓ

నేడు నాగసముద్రంలో మేకపాటి పర్యటన

కలిగిరి: మండలంలోని నాగసముద్రం సచివాలయంలో మంగళవారం నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రత్యేక గ్రామ సభలో ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.